క్లుప్తంగా

ఓటరు జాబితాలో స్థానికేతరులను తొలగించాలి



కార్యదర్శికి వినతిపత్రమిస్తున్న గ్రామస్తులు

శంకరపట్నం: మండలంలోని ధర్మారం ఓటరు జాబితాలోని స్థానికేతరులను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి శనివారం గ్రామస్తులు విన్నవించారు. కన్నాపూర్ గ్రామానికి చెందిన వారిని ధర్మారం ఓటరు జాబితాలో నమోదు చేశారని ఆరోపించారు. 640 మందితో ఓటరు జాబితా రూపొందించగా 57 మందిని తొలగించాలని మల్లేశం, శ్రీకాంత్, కళ్యాణ్, సంపత్ ఎంపీడీవో కృష్ణప్రసాద్‌తోపాటు కార్యదర్శిని కలిసి వివరించారు.

'ఈజీఎస్' సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



జంగపల్లిలో పనుల సూచిక బోర్డును పరిశీలిస్తున్న ఏవో అశోక్

గన్నేరువరం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనుల వివరాలను తెలిపే సూచికల బోర్డులను ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీవో ఏవో అశోక్ సూచించారు. మండలంలోని జంగపల్లి, మాదాపూర్, ఖాసీంపేట గ్రామాల్లో శనివారం పనులను పరిశీలించారు. 2023–24లో చేపట్టిన ఉపాధిహామీ పనుల వివరాల సూచికల బోర్డులను పరిశీలించారు. జాబ్‌కార్డుల వివరాలను తెలుసుకున్నారు. అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో స్వాతి, ఈసీ రమేశ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



ఇప్పల్‌నర్సింగాపూర్‌లో సభ్యత్వ నమోదు చేయిస్తున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్: మున్సిపల్ పరిధి ఇప్పల్‌నర్సింగాపూర్‌లోని 61, 62, 63 బూత్‌ల్లో శనివారం బీజేపీ శ్రేణులు సభ్యత నమోదు నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయించాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, శక్తి కేంద్ర ఇన్‌చార్జి యాళ్ల సంజీవరెడ్డి, పట్టణ కార్యదర్శి పాడారి కొమరయ్య, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, బూత్ అధ్యక్షులు పాడారి అనిల్, దండ సమ్మిరెడ్డి, కొండల్ రెడ్డి, గొట్టె రవీందర్ పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు



క్రాంతికి కండువా కప్పుతున్న వాసుదేవరెడ్డి

జమ్మికుంట: సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సీపీఎంకు మద్దతు తెలపాలని పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం బజారు హమాలీశాఖ మహాసభను నిర్వహించారు. ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వాలు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. ప్రజల పక్షాన న్యాయం కోసం నిలబడేది సీపీఎం మాత్రమేనని అన్నారు. జమ్మికుంట నూతనశాఖ కార్యదర్శి కాంత్రి, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, మండల నాయకులు కుమార్, ఓదెలు, శాఖ సభ్యులు సమ్మయ్య, రాజు, శంకర్, ఖలీల్‌పాషా, హరీశ్ పాల్గొన్నారు.

గోపాల్‌రావుపేట మార్కెట్ పాలక వర్గం

రామడుగు: గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా తిరుమల, వైస్ చైర్మన్‌గా సత్యనారాయణ, డైరెక్టర్లుగా నారాయణ, బాబు, కనకయ్య, ఏల్లయ్య, శంకరయ్య, వేణుగోపాల్‌రెడ్డి, రాజశేఖర్, లక్ష్మణ్, కుమారస్వామి, రాజేశం, మల్లేశం, సత్యనారాయణ , కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణారెడ్డి పేర్లను ఉత్తర్వుల్లో ప్రకటించింది.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



జమ్మికుంట: కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



చొప్పదండిలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో పద్మశాలీ సంఘం నాయకులు

చొప్పదండి: పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దండె రాజయ్య, వల్లాల నగేశ్, ఎన్నం మునీందర్, మహేశుని మల్లేశం, దండె కృష్ణ, లింగయ్య, అనుమల్ల నర్సయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి రామారావు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ సాధన కోసం పదవులు త్యాగం చేసి మలిదశ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచిన గొప్ప వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వరాష్ట్ర కోసం పరితపించిన తెలంగాణ వాదిగా నిబద్ధత కలిగిన మహనీయుడని కొనియాడారు. ఎండీ సలీం, రమేశ్, మల్లేష్, అశోక్, మహేందర్, సమ్మయ్య, రాజు, మురళి పాల్గొన్నారు.

చిగురుమామిడి: తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్‌బాపూజీ అని చిగురుమామిడి మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వంగర మల్లేశం కొనియాడారు. మండల కేంద్రంలో లక్ష్మణ్ బా పూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తాను కనబర్చిన పట్టుదల సమాజాన్ని ప్రభావితం చేసిందని మల్లేశం కొనియాడారు. ఈకార్యక్రమంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు దాసరి ప్రవీణ్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శి మంచికట్ల కనుకయ్య, ఆయా గ్రామాల నాయకులు బైరి శ్రీనివాస్, నరాల రా జయ్య, బొల్లబత్తిని రవీందర్, తిరుపతి, దాసరి సదానందం, ఎన్నం వెంకటేశం, మోర పద్మనాభం, వంగ శ్రీహరి, మోర కనుకయ్య, రవి, నాగరాజు పలువురు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

డీఈవో జనార్దన్‌రావు



మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

మానకొండూర్: విద్యార్థులు రోజుల తరబడి స్కూల్‌కు హాజరుకాకపోతే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి బడికి హాజరయ్యేలా చూడాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిందండ్రులు, ఉపాధ్యాయులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. భాషమీద నైపుణ్యం సాధించాలని కోరారు. రాజీవ్‌నగరకాలనీ విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించి ప్రతిరోజు బడికి రావడానికి ప్రత్యేక సూచన చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మధుసూదనాచారి, జిల్లా సమన్వయ కర్త ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవ



వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

రామడుగు: మండలంలోని వెదిర గ్రామ పరిధి కేజీబీవీలో శనివారం స్వచ్ఛతాహీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ వెంకటలక్ష్మీ, ఎంపీడీవో రాజేశ్వరి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కిషన్‌స్వామి, వేణు, పాఠశాల ప్రత్యేకాధికారి కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చొప్పదండి: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా బస్టాండపరిసరాలను శుభ్రం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో ఒకటో వార్డు పరిధిలోని డీ 86 కెనాల్ నుంచి మర్లవాడ, తొగరిమామిడి కుంట దారిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ ప్రశాంత్‌కుమార్, వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో శనివారం స్వచ్ఛతాహీ సేవపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. స్వచ్ఛతాహీసేవలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై పోటీలు నిర్వహించారు. విజేతలు సబా మోహమ్మదీ, చందన, రిషిత, మణిసాయి, దీపక్, అక్షయ, నందనకు బహుమతులు అందజేశారు. ప్రిన్స్‌పాల్ సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీమంతం, అన్నప్రాసన



మాట్లాతున్న సీడీపీవో సుగుణ

జమ్మికుంట: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని హుజూరాబాద్ సీడీపీవో సుగుణ అన్నారు. మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పోషణ్ అభియాన్‌లో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీల్లో అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఎంపీడీవో భీమేశ్, వైద్యశాఖ అధికారి మనోహర్, డాక్టర్ బిందు, కేవీకే శాస్త్రవేత్త ప్రశాంతి, ఐసీపీఎస్ రమేశ్, రోహిణి, అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: గట్టుదుద్దెనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్, వన్నారం గ్రామాల్లో ఆదివారం ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని విద్యుత్ శాఖ ఏఈ రమేశ్ శనివారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాయిదా

హుజూరాబాద్: హుజూరాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం జరగాల్సి ఉండగా జూనియర్ అకౌంటెంట్ రాలేదన్న కారణంతో కౌన్సిలర్లు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అధికారులు హాజరైనప్పుడే సమావేశం నిర్వహించాలని కౌన్సిలర్లు డిమాండ్ చేసినట్లు తెలిసింది. అధికారులందరూ హాజరయ్యేలా చూసి సమావేశం నిర్వహిస్తామని కమిషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు.

ఘనంగా హిందీ దివస్..



హిందీ దివస్‌లో టీచర్లు నరసింహారెడ్డి, తిరుమల

తిమ్మాపూర్: భారతదేశం విభిన్న సంస్కృతి, సంప్రదాయం, ఆచారాలకు నిలయమని మొగిలిపాలెం జిల్లాపరిషత్ పాఠశాల హిందీ టీచర్ సీహెచ్ తిరుమల అన్నారు. పాఠశాలలో హెచ్‌ఎం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం హిందీ దివస్ నిర్వహించారు. తిరుమల మాట్లాడుతూ.. హిందీ ప్రాముఖ్యతపై పాఠశాలలో విద్యార్థులకు హిందీ మేళా, పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్‌ఎంసీ చెర్‌పర్సన్ లావణ్య, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని రాయికల్ ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ దివాస్ నిర్వహించారు. విద్యార్థులతో హిందీ మాట్లాడించారు. అనంతరం విద్యార్థుల నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ల్యాబ్, లైబ్రరీని హెచ్‌ఎం అనితారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన కమిటీ



నూతన కమిటీ సభ్యులు

శంకరపట్నం: కొత్తగట్టు దుర్గాదేవి శరన్నవరాత్రుల కమిటీని శనివారం నియామకం చేశారు. అధ్యక్షుడిగా కొండాల్, ఉపాధ్యక్షుడిగా రంజిత్‌కుమార్, కోశాధికారిగా కొండాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నిరంజన్‌రెడ్డి, సభ్యులుగా అనిల్, తిరుపతిరెడ్డి, దిలీప్, శివ, శ్రావణ్, కల్యాణ్, కుమారస్వామి, పవన్, శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. విగ్రహాన్ని ఐలయ్యరేణుక, పూజాసామగ్రి రాజేశ్వర్ రావురూప అందిస్తారని సభ్యులు తెలిపారు.

28న అవగాహన సదస్సు

హుజూరాబాద్: పట్టణంలో 28న డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పాలడుగు అలేఖ్య తెలిపారు. శనివారం కోర్టు హాల్‌లో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

✦ వ్యవసాయబావిలో మృతదేహం లభ్యం

గంగాధర: మండలంలోని ఉప్పరమల్యాల గ్రామ శివారు వ్యవసాయ బావిలో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం తేలడంతో గ్రామస్తులు విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. మృతుడి ఒంటిపై నీలం రంగు ప్యాంట్, టీ షర్టు ఉందని, సుమారు 45 ఏళ్లు ఉంటాయని గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

✦ బంగారు ఆభరణాలు అపహరణ

చొప్పదండి: బ్యాంకులో బంగారు ఆభరణాల తాకట్టు పెట్టడానికి రాగా చోరీకి గురైన సంఘటన చొప్పదండి పట్టణంలో జరిగింది. ఎస్ఐ అనూష తెలిపిన వివరాలు...భూపాలపట్నం గ్రామానికి చెందిన మహిళ ఆరుతులాల నగలు తాకట్టు పెట్టేందుకు వచ్చింది. బ్యాగ్ బ్యాంకులోనే పెట్టేసి బయటకు వచ్చింది. మళ్లీ వెళ్లి చూడగా బ్యాగ్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

✦ కాంగ్రెస్ పార్టీ సమీక్షలో వొడితెల ప్రణవ్

హుజూరాబాద్: హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సమావేశంలో పాల్గొన్నారు.

✦ ఆర్థికసాయం

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్‌కి చెందిన మారాజు లచ్చయ్య, బొల్లబత్తిని చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలకు గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు మల్కాపురం రాజేశంగౌడ్ శనివారం రూ. రెండువేల చొప్పున అందజేశారు.

✦ స్నేహితుడి కుటుంబానికి..

చొప్పదండి: స్నేహితుడి కుటుంబానికి పదోతరగతి మిత్రులు శనివారం రూ.50 వేలు అందించారు. మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన చీకట్ల మహేందర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సేకరించిన మొత్తాన్ని మహేశ్ కూతురు పేరుపై డిపాజిట్ చేసి ఆ పత్రాలను మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు.

✦ ఇద్దరిపై కేసు

జమ్మికుంట: ఎస్సారెస్పీ కాలువ భూమిలో సీసీ రోడ్డు వేసిన ఇద్దరిపై శనివారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మున్సిపల్ పరిధి రామన్నపల్లి ఎస్సారెస్పీ ఆధీనంలో ఐఆర్ 8ఎల్ డీబీఎం 16 ఉపకాలువ కట్టను ధ్వంసం చేసి గ్రామానికి చెందిన పూరెల్ల రాకేశ్, మేడిపల్లి రవీందర్ సీసీరోడ్డు నిర్మించారు. డీఈఈ రాము ఫిర్యాదుతో ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

✦ అధికారుల సర్వే

జమ్మికుంట: జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం పక్కన ప్రభుత్వ భూమిలో ఏడీ ప్రభాకర్, కరీంనగర్ డివిజన్ సర్వేయర్ రవీంద్రాచారి, హుజూ రాబాద్ డివిజన్ ఫయక్ అలీ సర్వే బృందం ఆర్డీవో రమేశ్‌బాబు, తహసీల్దార్ రమేశ్ సమక్షంలో శని వారం సర్వే నిర్వహించారు.

✦ పట్టభద్రుల ఓటుహక్కు నమోదు

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్, కల్వల, రాజాపూర్ గ్రామాలలో వీఎస్ఆర్ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల ఓటుహక్కు నమోదు చేపట్టారు. అల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డికి కరీంనగర్ , నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు మద్దతుగా నిలవాలని కోరారు.

✦ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సాహితి ఫౌండేషన్ సభ్యులు అన్నారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, నియంత్రణ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

✦ డ్రంకెన్ డ్రైవ్

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిపై కేసు నమోదు చేశారు.

✦ ఉద్యమకారులకు ఇళ్లస్థలాలివ్వాలి

హుజూరాబాద్/హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/ఇల్లందకుంట: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఇంటిస్థలం, పెన్షన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు శనివారం ఆయా మండలాల తహసీల్దారలకు వినతిపత్రాలు అందజేశారు.

✦ ఏసియన్ ఎక్స్‌లెన్స్ అవార్డుకు గంప రవికుమార్ ఎంపిక

చిగురుమామిడి: విద్యారంగలో విశేష కృషిచేసిన మండలంలోని బొమ్మనపల్లికి చెందిన గంప రవికుమార్ ఏసియన్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2024కు ఎంపికయ్యాడు. దేశంలో 30 మందికి అవార్డులు ప్రకటించగా తెలంగాణ నుంచి రవికుమార్ మాత్రమే ఎంపికయ్యారు.

✦ ఆర్ఐ-2గా సత్యనారాయణ

గన్నేరువరం: గన్నేరువరం ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఫహిమొద్దీన్ మానకొండూర్‌కు, మానకొండూర్ ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ గన్నేరువరంకు ఆర్‌ఐ-2గా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా శనివారం బాధ్యతలు చేపట్టారు.



సైదాపూర్: మండలంలోని సైదాపూర్-గర్రెపల్లి మధ్య కల్వర్టు గతేడాది వర్షాకాలంలో తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వం తారురోడ్డుతో పాటు కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. తారురోడ్డు పనులు పూర్తయ్యాయి కానీ బ్రిడ్జి నిర్మాణం దక్కించుకున్న కాంట్రాక్టర్ బేస్‌మెంట్ వరకు పనులు చేసి ఆపేశాడు. దీంతో గ్రామస్తులు సైదాపూర్ వెళ్లడానికి పది కిలోమీటర్లు తిరిగి వెళ్తున్నారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
భూక్య యాదగిరి, ఎంపీడీవో, సైదాపూర్ సెల్ నం : 99499 27547

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత



టై, బెల్టులు అందజేస్తున్న ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి

జమ్మికుంట: విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాలలో శనివారం హెచ్‌ఎం సరిత ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...పిల్లలు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన చదివేలా చూడాలని, సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. హెచ్‌ఎం సరిత సొంతంగా విద్యార్థులకు టై, బెల్ట్స్, ఐడీకార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



వినితిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు

జమ్మికుంట: మున్సిపల్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాజమల్లు ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డికి వినతిపత్రం అందజేవారు. ఈసందర్భంగా సమాన పనికి సమాన వేతనం, నెలకు రూ.26 వేల వేతనంతోపాటు పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, వృతి నైపుణ్యం కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు దొడ్డె రత్నాకర్, కోశాధికారి జక్కే కరుణాకర్, బోళ్ల శ్రీనివాస్, కామిడి సదాశివరెడ్డి, దూడపాక స్వామి, శశికుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


జాతీయ స్థాయి పోటీలకు నవోదయ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ మంగతాయారు

చొప్పదండి: జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీల్లో బి. పల్లవి, శశాంక్, మణిచరణ్ న్యూఢిల్లీ జవహర్ నవోయద తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారని వివరించారు. విద్యార్థులతో పాటు శిక్షణ ఇచ్చిన పీఈటీ రాధికను ప్రిన్సిపాల్ అభినందించారు. అలాగే జవహర్ నవోదయలో ప్రవేశానికి ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జాతీయ సాహస కృత్యాలకు మల్లాపూర్..



విద్యార్థులతో హెచ్‌ఎం ఉమారాణి, ట్రైనర్

తిమ్మాపూర్: మండలంలోని మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్యానా రాష్ట్రం గడ్‌పూర్‌లోని నేషనల్ యూత్ అడ్వెంచర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అక్టోబర్ ఆరో తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ సాహస కృత్యాల శిబిరానికి ఎంపికయ్యారు. లీడర్ ట్రైనర్ షరీఫ్ అహ్మద్ నేతృత్వంలో విద్యార్థులు ఎం. భువన తేజ్ (ఏడో తరగతి), పి.కె.శ్రుతి, పి.అన్విత, పి.రశ్మిత, సాత్విక్ (8వ తరగతి), ఎస్.రక్షిత, బి.మధుప్రియ, బి.శివగణేష్, పి.మహేశ్, బి.అభినయ్(9వ తరగతి) శిబిరంలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు పి.ఉమారాణి తెలిపారు. వివిధ సాహస కృత్యాల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని, విద్యార్థులకు భౌతిక, మానసిక బలాన్ని పెంపొందించడానికి సహకరిస్తాయన్నారు. విద్యార్థులను శనివారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో హెచ్‌ఎం, తల్లిదండ్రులు, గ్రామస్తులు, టీచర్లు అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో మధుసూదనాచారి, స్కౌట్ జిల్లా కార్యదర్శి కంకణాల రాంరెడ్డి, టీచర్లు సత్యనారాయణ, చక్రధర్, సయ్యద్ షఫీక్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

గంగాధర: మండలంలోని న్యాలకొండన్నపల్లి గ్రామం తెలంగాణ మోడల్ పాఠశాలలో శనివారం మండలస్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలను ప్రిన్సిపాల్ పద్మ ప్రారంభించారు. షాట్‌పుట్, హైజంప్, లాంగ్‌జంప్, పరుగు పందెం పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పీడీ బాబుశ్రీనివాస్ పేర్కొన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. కార్యక్రమంలో రవీంద్రనాథ్‌ఠాగూర్, నరేశ్, పీఈటీలు పాల్గొన్నారు.

గణిత, విజ్ఞాన మేళాలో విద్యార్థులు ప్రతిభ

వీణవంక: జగిత్యాల జిల్లా కోరుట్ల శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగిన విభాగ్ స్థాయి గణిత, విజ్ఞాన మేళాలో మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ విద్యార్థి రాజోజుల ఆదిత్యాచారి నూతన ఆవిష్కరణలో మొదటి బహుమతి సాధించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.